

భద్రత లేని బడి బస్సులు

- ఫిట్‌నెస్ ధ్రువీకరణ లేకుండానే రోడ్డుపైకి - చిన్నారుల ప్రాణాలతో చెలగాటం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

బడి బస్సులు భద్రల లేకుండానే నడిచేస్తున్నాయి. ఫిట్‌నెస్ ధ్రువీకరణ లేకుండానే రోడ్డుపైకి వచ్చేస్తూ చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. వీటిపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు....

ప్రయివేటు, కార్పొరేటు బడులంటేనే మొదట గుర్తొచ్చేది బడి బస్సు. 10 నుంచి 20 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాల నుంచి కూడా ఆ బడి బస్సుల్లో విద్యార్థులు పాఠశాలలకు రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నారులు నిత్యం పాఠశాలకు రాకపోకలు సాగించే అలాంటి బడి బస్సులు భద్రత లేకుండా నడిచేస్తున్నాయి. కర్నూలు జిల్లాలోని పాఠశాల బస్సుల్లో 20 శాతం బస్సులు ఫిట్‌నెస్ ధ్రువీకరణ లేకుండా నడుస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫిట్‌నెస్ లేని పాఠశాల బస్సుల శాతం 32 శాతంగా ఉంది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 1,222 పాఠశాల బస్సులు ఉండగా వాటిలో 822 బస్సులకు ఫిట్‌నెస్ ఉండగా 400 బస్సులు ఫిట్‌నెస్ లేకుండా నడుపుతున్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 530 పాఠశాల బస్సుల్లో 108 బస్సులకు ఫిట్‌నెస్ లేదు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ఫిట్‌నెస్ లేని బస్సులు ఫిట్‌నెస్ తీసుకోవాల్సి ఉండగా యాజమాన్యాలు ఆ వైపు దృష్టి సారించడం లేదు. చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆ బస్సులను విద్యార్థులను తరలించేందుకు ఉపయోగిస్తున్నారు. పాఠశాల, కళాశాలల బస్సులకు సామర్థ్య పరీక్షలు చేసుకునేందుకు వీలుగా ఉమ్మడి జిల్లాలోని ఆర్‌టీఏ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో ఉంటూ సామర్థ్య పరీక్షలు చేపడుతున్నారు. ఫిట్‌నెస్ ధవపత్రం, పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలతో పాటు డ్రైవర్‌కు సంబంధించిన లైసెన్స్ చూపించి పరీక్షలు నిర్వహించుకోవాల్సి ఉంటుంది. డ్రైవర్ లైసెన్స్ వివరాలు బస్సుపై ముద్రించి ఉండాలి. అయితే డ్రైవర్‌తో పాటు బస్సులో ఉండే సహాయకుల వివరాలను కార్మిక శాఖ కార్యాలయంలో నివేదించి వారు ధ్రువీకరించిన పత్రం సైతం రవాణా శాఖ కార్యాలయంలో సమర్పించాలి.

నిబంధనలు ఇవీ...

- పాఠశాలల బస్సులు నడిపే డ్రైవర్ వయస్సు 60 ఏళ్ల లోపు ఉండాలి.
- ఐదేళ్లు భారీ వాహనం నడిపిన అనుభవం తప్పనిసరి.
- ప్రతి పాఠశాల బస్సుకు డ్రైవర్‌తో పాటు క్లీనర్‌ను నియమించుకోవాలి.
- బస్సు కండీషన్‌లో ఉండటమే కాకుండా బ్రేక్ వేసిన సమయంలో నాలుగు వైపులా పార్కింగ్ లైట్లు వెలగాలి.
- ప్రథమ చికిత్స బాక్స్, ఫైర్, అత్యవసర ద్వారాలు ఉండాలి.
- చిన్నపిల్లలు బస్సు ఎక్కేలా మెట్లకు కింది భాగంలో అదనంగా మరో మెట్టు అమర్చుకోవాలి.
- బస్సులోని కిటికీలకు ఇరువైపులా నాలుగు వరుసల పైపులు, జాలి అమర్చి ఉండాలి.
- వాహనం వేగంగా నడిపినా, అజాగ్రత్తగా వ్యవహరించినా, నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడినా డ్రైవర్లపై చర్యలు తీసుకునేలా పేరెంట్స్ కమిటీ ద్వారా బస్సులో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలి.
- బస్సుకు ముందు రెండు వైపులా పాఠశాల, కళాశాలల చిరునామాతో పాటు ఫోన్ నంబర్ విధిగా రాయాలి.

ఫిట్‌నెస్ లేని బస్సులపై కేసులు

పాఠశాల బస్సులు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలి. ఫిట్‌నెస్ లేని బస్సులపై కేసులు నమోదు చేసేందుకు మూడు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాము. ఆ డ్రైవ్‌లో ఫిట్‌నెస్ లేని బస్సులపై 15 కేసులు నమోదు చేశాం. అన్ని బస్సులూ ఫిట్‌నెస్ చేయించుకునేలా చర్యలు చేపడుతున్నాం.

- రమేష్, కర్నూలు ఆర్‌టిఒ.



ఎపిఇ ఎపి సెట్‌లో మెరిసిన గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎపి ఇంజనీరింగ్ , అగ్రికల్చరల్ అండ్ మెడికల్ అర్హత పరీక్షలో చిన్నటేకూరు గురుకుల అకాడమీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇఎపి సెటలో ఇంజనీరింగ్ విభాగంలో తమ అకాడమీ నుండి 55 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో దాదాపుగా 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. అగ్రికల్చర్ , మెడిసిన్ విభాగంలో 43 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. అన్ని పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు పూర్తిస్థాయిలో మెరిట్ సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ అకాడమీ ద్వారా విద్యార్థులు మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.






లక్ష్యంతో ఇష్టంగా చదివాను...

- మెడిషిన్ ర్యాంకు సాధించిన టి.హరిత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు సులభంగా చేరుకోవచ్చునని విద్యార్థిని టి.హరిత నిజం చేసింది. తల్లి మరణించినా ఇంటి పనులు చేసుకుంటూ తండ్రి నానమ్మ ప్రోత్సాహంతో, కష్టంతో కాకుండా ఇష్టంగా చదివితే లక్ష్యాలను చేరుకోవడానికి ఇబ్బంది ఉండదని నిరూపించింది. నాకు కష్టంగా ఉంది? నాకు చేత కావడం లేదని అనుకుంటే ఎందులో కూడా రాణించలేరు. నేనెందుకు సాధించలేను? నాతో ఎందుకు కాదు అని ఒక్కసారి ఆలోచించి లక్ష్యంతో చదివిన అమ్మాయి జిల్లా స్థాయిలో మార్కులు సాధించి అందరినీ అబ్బుర పరిచింది. మంగళవారం కర్నూలు పట్టడానికి చెందిన లేటు టి. క్రిష్ణ వేణి, లక్ష్మీ నారాయణ, దంపతుల రెండోవ కూతురు టి.హరిత కర్నూలులోని నారాయణ జూనియర్ కాలేజీలో చదువుతూ ప్రథమ ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయి టాప్ మార్పులు సాధించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. అధ్యాపకులతో భేష్ అనిపించు కోగలిగింది టి.హరిత. అనుకున్న లక్ష్యాలను ఆమె అధికమించింది. ఈ సందర్భంగా విలేకరులతో టి.హరిత మాట్లాడుతూ ఒక ప్లాన్ ప్రకారంగా చదవడం వల్లనే ఈ విజయం వచ్చిందన్నారు. మా తండ్రి నానమ్మ ఎంతో ప్రోత్సహిం చారు. వారు అందించిన ప్రోత్సహం ఎప్పటికీ మరువలేను. అధ్యాపకులు ఇచ్చిన సలహాలు సూచనలు తూచతప్పక పాటించడం వల్లే ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియం ప్రథమ బైపిసిలో ఇంగ్లీష్ పేపర్ వన్ 94 , సంస్కట్ పేపర్ వన్ 98,బాటనీ పేపర్ వన్ 60 జువాలజీ పేపర్ వన్ 60, ఫిజిక్స్ పేపర్ వన్ 60, కెమిస్ట్రీ పేపర్ వన్ 60 మార్కులు రావడంతో 440, గాను 432 మార్కులు సాధించి జిల్లా టాప్ మార్కులు సాధించానని వివరించారు. విలువైన సమయాన్ని వృధా చేయకుండా సక్రమంగా ప్లానింగ్ ప్రకారంగా చదవు కుంటే మార్కులు సాధించడమే కాదు జిల్లా రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించవచ్చునని సంకల్ప బలం ఏర్పడిందని చెప్పారు. అధ్యాపకులు లెసన్ చెప్పే టప్పుడు శ్రద్ధగా వింటే మంచి మార్కులు సాధించవచ్చునన్నారు. ఇంటిదగ్గర సమయాన్ని వృధా చేయకుండా నేను పెట్టుకున్న లక్ష్యాలను అధిగమించడానికి ఉదయం తెల్లవారుజామున చదవడం వల్ల నా లక్ష్యం నెరవేరిందని తెలిపారు. ఇంతటితో నా లక్ష్యం నెరవే రిందని తృప్తి పడటం లేదు. నా గోల్ సాధించేంత వరకు నా లక్ష్యం ఆశయం ఈ రెండు సాధించడమే నాకు ఏకైక ధ్యేయమన్నారు. అమ్మాయి చెప్పే మాటలకు తండ్రి నానమ్మ ఎంతో ఆనందపడుతూ పరవశించి పోయారు. నేను ముందుకు వెళుతున్నానంటే నా ప్రతి అడుగులో మా తండ్రి నానమ్మ ఉన్నారని చెప్పారు. మా తండ్రి నానమ్మ ఆశయం నా లక్ష్యం నెరవేరుతుందని దృఢంగా నేను నమ్ముతున్నాని పేర్కొన్నారు. విద్యార్థిని టి.హరిత బలమైన నమ్మకాన్ని నిజం కావాలని అందరం ఆశిద్దాం.



మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మత్తుపదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాలులో మత్తుపదార్థాల నియంత్రణపై జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్, సెబ్ అదనపు ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ మత్తుపదార్థాల నియంత్రణలో భాగంగా వాటికి అలవాటు అయిన వారిని కుటుంబ డాక్టరు విధానం ద్వారా ఇంటింటికి వైద్యం అందించే వైద్య సిబ్బంది గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయం అందజేయాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో కూడా సమీక్ష సమావేశాలు నిర్వహించుకొని వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు వాహనాల ద్వారా మత్తు పదార్థాల రవాణా జరిగే అవకాశం ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా బస్సులలో పార్సల్ సర్వీసుల ద్వారా రవాణా చేసే వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్‌టిసి ఆర్‌ఎంను ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి అన్ని పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాలలో మత్తుపదార్థాల వాడకం వల్ల జరిగే అనర్థాలను సూచిస్తూ బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా ఎస్పీ జి.కష్ణకాంత్ మాట్లాడుతూ మత్తు పదార్థాల రవాణాకు సంబంధించి కౌంటర్ ఇంటెలిజెన్స్ వారు ఇచ్చిన సమాచారం మేరకు దాడులు చేసి సీజ్ చేస్తామన్నారు. ఎక్కువ శాతం ఇతర ప్రాంతాల నుండి భవన నిర్మాణ పనులకు వచ్చే వారే మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, అందుకు వారికి కూడా వాటి పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్పీ యుగంధర్ బాబు జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ ఇప్పటి వరకు సుమారు 74 కళాశాలలోని విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించామన్నారు. పోలీసులు కూడా గ్రామాలలో పల్లెనిద్రకు వెళ్ళినపుడు అక్కడి గ్రామస్తులకు కూడా వాటి పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఎక్కువ శాతం యువత మత్తు పదార్థాలు వినియోగిస్తున్నారని వారిపై ప్రత్యేక చర్యలు కూడా తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా మెడికల్ షాపుల నందు కూడా మత్తుకు సంబంధించిన మందులు ఇచ్చే సమయంలో సంబంధిత సిబ్బంది తప్పనిసరిగా ప్రిస్కిప్షన్ ఉంటేనే మందులు అందజేయాలన్నారు. వైట్నర్స్ వల్ల కూడా ఎక్కువ శాతం యువత మత్తుకు బానిస అవుతున్నారని జిల్లా కలెక్టర్‌కు తెలుపగా వైట్నర్స్ అమ్మే స్టేషనరీ షాపులలో ఎంత మేరకు వైట్నర్స్ కొన్నారు. ఎంత మేరకు అమ్మకాలు జరిగాయి తదితర వివరాలను పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో మున్సిపల్ కమిషనర్, మండల స్థాయిలో ఎంపిడిఒలు స్టేషనరీ షాపుల యజమానుల నుంచి వివరాలు సేకరించేలా ఆదేశాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ నాగేశ్వరరావు, కర్నూలు ఆర్డీఓ హరి ప్రసాద్, పత్తికొండ ఆర్డీఓ మోహన్ దాస్, జిల్లా వైద్యాధికారి డాక్టరు రామ గిడ్డయ్య, డిఎఫ్‌ఒ పి.శివశంకర్ రెడ్డి, అసిస్టెంట్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రమాదేవి, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, ఆర్‌టిసి ఆర్‌ఎం టికె.రామం, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

రక్తదానం చేయండి

ప్రాణదాతగా నిలవండి

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ప్రపంచ రక్తదాత దినోత్సవం కార్యక్రమానికి హాజరైన స్వచ్ఛంద సంస్థలకు, పాఠశాల విద్యార్థులకు సూచించారు. బుధవారం నగరంలోని రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో వైద్య , ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యం లో రెడ్ క్రాస్ సొసైటీ తో కలిసి ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ రక్తదాత దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబంలో వెలుగును నింపిన వారవుతారన్నారు. తగిన ప్రచారం కల్పిస్తూ సంఘీభావంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఒక వ్యక్తికి రక్తదానం చేయడం వల్ల ఒక కుటుంబానికి సహాయం చేసిన వారవుతామని ఇది ఒక మంచి అలవాటుగా చేసుకుని స్వార్థం లేకుండా సహాయం చేయడం వంటి అలవాట్లు నేర్చుకొని ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. అత్యవసర సమయంలో వారి గురించి ఆలోచించకుండా ఇతరులకు సాయం చేస్తుంటారన్నారు. అలాంటివారిని ప్రోత్సహించాలన్నారు. అంతకుముందు రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. రక్తదాన కార్యక్రమానికి ప్రోత్సహించిన వారికి మెమెంటోలు బహుకరించారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కెజి. గోవిందరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా 5 వేల మంది రక్తదానం చేశారని, దాతలు చేసిన రక్తాన్ని దాదాపు 7,000 మంది పేషెంట్లకు అందించామని తెలిపారు. కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్‌ఓ రామ గిడ్డయ్య, జిజిహెచ్ సూపరిండెంట్ నరేంద్రనాథ్, జిల్లా కంట్రోలింగ్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ , డిపిఎం ఆలీ హైదర్, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ మహేంద్ర కుమార్,మాజీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంసీ మెంబర్లు, కె.వి సుబ్బారెడ్డి, మీనాక్షి ,ఐ. నరసింహ,ప్రభాకర్ రెడ్డి, అరుణ ,మధుసూదన్, బీమాశంకర్‌రెడ్డి, బాబురాజు, ఎల్లారెడ్డి ,మెడికల్ ఆఫీసర్ రామచంద్రారావు, డిస్టిక్ కోఆర్డినేటర్ రమేష్ బాబు, వివిధ పాఠశాల విద్యార్థులు, ఎన్‌సిసి వారు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాల నియంత్రణపై మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన



ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులతో శ్రీచైతన్య ఎజిఎం మురళీకృష్ణ

నీట్ , ఎప్సెట్ 2023 ఫలితాలలో శ్రీ చైతన్య విజయకేతనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

13న విడుదలైన నీట్ -2023 పరీక్షా ఫలితాలలో కర్నూలు శ్రీ చైతన్య విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి, మంచి మార్కులు, ర్యాంకులు సాధించారని అభినందన సభలో కళాశాల ఎజిఎం మురళీకృష్ణ తెలిపారు. ఆలిండియా స్థాయిలో ఎస్.జతిన్ 675 మార్కులతో 1239 వ ర్యాంకు, జి. అలేఖ్య 638 మార్కులతో 1177వ ర్యాంకు, వై. పూజిత మేఘన 623 మార్కులతో 2021వ ర్యాంకు , డి. రచనశ్రీ 614 మార్కులతో 9031వ ర్యాంకు లాంటి మరెన్నో ర్యాంకులు సాధించారు. 600 మార్కులు ఆ పైన సాధించిన విద్యార్థులు నలుగురు, 500 మార్కుల పైన 15 మంది సాధించారని ఎజిఎం తెలిపారు. ఈ రోజు విడుదలైన ఎపిఎంసెట్ ఫలితాలలో జి. అలేఖ్య 246వ ర్యాంకు, వై.నాగ చంద్రిక 973వ ర్యాంకు, సిహెచ్. లిఖితాంబిక 1355వ ర్యాంకు, ఎమ్. విశాల్ హృదయ్ 1519వ ర్యాంకు, కె.గీతిక 1771వ ర్యాంకు, ఇ.జయంత్ 1819వ ర్యాంకు, ఎస్.శృతి కీర్తన 1907వ ర్యాంకు, జె. అక్షయ రావ్ 1966 లాంటి ఎన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 1000లోపు ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు ఇద్దరు, 2000లలోపు ర్యాంకులు సాధిం చిన విద్యార్థులు తొమ్మిది, 5000ల లోపు ర్యాంకులు సాధించిన 45 విద్యార్థులు, 10000లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 102 ఉన్నా రన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లి దండ్రులను, ఉపాధ్యాయులను కళాశాల ఎజిఎం మురళీకృష్ణ ,డీన్స్ సరళ బాలాజీ అభినందించారు. అన్ని కేటగిరీలలో కలిపి 87 మంది విద్యార్థులకు పైగా వివిధ మెడికల్ కళాశాలలో సీట్లు సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ , ఎపిఇసెట్ ద్వారా వచ్చిన ర్యాంకులతో రాష్ట్రంలోని బాగా పేరొందిన కళాశాలలకు అర్హత సాధించారని తెలిపారు.

హక్కుల సాధనకు గంగ పుత్రులు ఏకామవ్వాలి

ప్రజాశక్తి-సి బెళగల్

హక్కుల సాధనకు గంగ పుత్రులు ఏకమవ్వాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు నరేష్, జిల్లా నాయకులు సత్రం రామకృష్ణుడు, సుభాష్ చంద్ర బోష్, ఈర్లదిన్నె శ్రీనివాసులు అన్నారు. బుధవారం బెళగల్ లోని గంగాదేవి ఆలయ ఆవరణలో కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా టిడిపి ప్రభుత్వం గంగ పుత్రుల సంక్షేమం కోరిందని, వైసిపి ప్రభుత్వం జిఒ 217 తెచ్చి పథకాలలో కోతలు విధించిందని వాపోయారు. రానున్న ఎన్నికల్లో హక్కులు తీర్చేపాలకులను ఎన్నుకోవాలని, ఇదే సి.బెళగల్‌లో చెరువు రిజర్వాయర్‌కు తప్పక పాటు పడతామని పేర్కొన్నారు.



పి తరణి 598



ఎ ప్రణీత 590



ఎన్‌వెంకటసాయిభార్గవ్ 583



కె. శ్రీజ 569



ఎ. వర్ష 567

నీట్ ఫలితాలలో ఎక్సెల్ అకాడమీ సంచలనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్


స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఎంబిబిఎస్ సీట్లసాధనలో అగ్రగామిగా ఎక్సెల్ అకాడమీ నిలుస్తోంది. నీట్ -2021 ఫలితాలలో 51 మంది విద్యార్థులకుగాను 12 ఎంబిబిఎస్ సీట్లు సాధించి సంచలనం సృష్టించింది. భూమిక రెడ్డి ఎఐఐఎంఎస్ మధురైలో సీటు సాదించింది. నీట్ -2022 145 మందికి గాను 28 ఎంబిబిఎస్ సీట్లు సాధించింది. నీట్-2023లో 150 మంది విద్యార్థులకుగాను దాదాపు 35 మంది విధ్యార్థులకు ఎంబిబిఎస్‌సీట్లు వస్తాయని ఆశిస్తున్నారు. 598, 630,637 మార్కులు సాధిస్తూ, గత 3 సంవత్స రాలుగా కర్నూలులో విజయకేతనం ఎగరవేసింది. అనుభవం అంకితభావం కలిగిన అధ్యాపకులలో నిరంతరం కృషిచేస్తూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి అత్యధిక మెడిషిన్ సీట్ల సాధించడానికి తోడ్పడిన అధ్యాపకులను డైరెక్టర్ అభినందించారు. పి తరణి 598, ఎ ప్రణీత 590, ఎన్ వెంకటసాయి భార్గవ్ 583, కె. శ్రీజ 569, ఎ. వర్ష 567 మార్కులు సాధించిన తదితర విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

నీట్ ,ఇఎపిసెట్ ఫలితాల్లో నారాయణకు ర్యాంకుల పంట

జాతీయ స్థాయి ఓపెన్ లో 2990వ ర్యాంకుతో సాయి ముఖేష్

ఎపి ఇఎపిసెల్‌లో 160వ ర్యాంకుతో పంకజాక్షి

కర్నూలు కలెక్టరేట్ : ఈనెల 13న రాత్రి ఎన్‌టిఎ ప్రకటించిన జాతీయ స్థాయి నీట్ బుధవారం , ఎపి ఇఎపిసెట్ (ఇంజనీరింగ్ అగ్రికల్చర్) ఫలితాల్లో కర్నూలు నారాయణ కళాశాల విద్యార్థులు నీట్ జాతీయ స్థాయిలో ఓపెన్ క్యాటగిరిల్లో , వివిధ క్యాటగిరిల్లో అత్యధిక ర్యాంకులను కైవసం చేసుకొని నీట్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఇఎపిసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో టాపర్లుగా నిలిచారు. ఈద్గా ఎదురుగా గల నారాయణ ఐసి బ్రాంచిలో నిర్వహించిన సభలో అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన అధ్యాపకులను , తల్లిదండ్రులను నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి.లింగేశ్వరరెడ్డి అభినందించారు. ఫలితాలు సాధించిన వారిలో కె.సాయి ముఖేష్ 670 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు 2990వ ర్యాంకు , క్యాటగిరి ర్యాంకు నందు 925 ర్యాంకు సాధించి జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలిచారు. ఇఎపిసెట్ అగ్రికల్చర్ విభాగంలో పి.పంకజాక్షి 160 ర్యాంకును , ఇంజనీరింగ్ విభాగంలో జె.పవన్ కుమార్ రెడ్డి 684 ర్యాంకులను రాష్ట్ర స్థాయిలో సాధించి టాపర్లుగా నిలిచారన్నారు. నీట్ కె.సాయి ముఖేష్ 670 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు 2990 వర్యాంకు క్యాటగిరి ర్యాంకులో 925, బ.కెరోలినాఎబ్లిన్ 665 మా ర్కులతో ఆల్ ఇండియా ర్యాంకు 3524వ ర్యాంకు , డి.సాయితీ 655 మా ర్కులు, వై.దినేష్ 636 మార్కులు , జె.దినేష్ రెడ్డి 633 మార్కులు, బి. విజయ పరీత 623మార్కులు, ఎ. నవ్యరెడ్డి 623 మార్కులు, ఎస్. సిద్దార్థ 619 మార్కులు, వి. మధుసుధన్ 615 మార్కులు, సి.శభరీష్ 614 మార్కులు, పి.పంకజాక్షి 612 మార్కులు, ఎస్ ఎస్ ప్రణవ్ సాయి 608 మార్కులు, ,సి.శివాని 596 మార్కులతో ఆలిండియా ర్యాంకులు సాధించారు. వివిధ క్యాటగిరీలలో 1000 లోపు నలుగురు, 2000 లోపు 10 మంది, 5000 లోపు 21 మంది, 10000 లోపు47మంది,20000లోపు 93 మంది ర్యాంకులను కైవసం చేసుకున్నారు.ఎపి సెట్ అగ్రికల్చర్ విభాగంలో పి.పంకజాక్షి 160 ర్యాంకు, ఎమ్.అస్త ముస్కాన్ 174 ర్యాంకు, కె.సాయి ముఖేష్ 175 ర్యాంకు, డి.సాహితి 192 ర్యాంకు, వై.దినేష్ 214 ర్యాంకు, సి. శబరీష్ 237 ర్యాంకు, ఎస్. సిద్ధార్థ 261 ర్యాం కు, ఐ.కరోలి నా ఎవ్లిన్ 293 ర్యాం కు, ఆర్. జయశ్రీ 305 ర్యాంకు, విజయ వర్షిత 320 ర్యాంకు, బి. విశ్లేషా 330 ర్యాంకు, ఎ. నవ్య రెడ్డి 333 ర్యాంకు, వై. ప్రవల్లిక 338 ర్యాంకు, జె. దినేష్ రెడ్డి 416 ర్యాంకు, హెచ్. ముస్కాన్ 480 ర్యాంకులు వచ్చాయి. 3,500 లోపు 15 మంది, 1000 లోపు 34 మంది, 2000 లోపు 82 మంది,5000 లోపు 164 మంది, 10000 లోపు 291 మందికి ర్యాంకులు వచ్చాయి. ఎపి ఇఎపి సెట్ ఇంజనీరింగ్ విభాగంలో జె. పవన్ కుమార్ రెడ్డి 684 ర్యాంకు, ఎ.వెంకట సాయి శ్రీ సాహితీ 889 ర్యాంకు, ఆర్. నిహారిక 989 ర్యాంకు, ఎ. అనుగ్య 1068 ర్యాంకు, ఇ.హరిణి 1130 ర్యాంకు, షేక్ ఖాజా సిబ్బిద్ నవాజ్ 1251 ర్యాంకు, కె.సాయి శ్రేష్ట 1262 ర్యాంకులు వచ్చాయి. 1000 లోపు ముగ్గురు, 2000 లోపు 14 మంది, 5000 లోపు 54 మంది, 10000 లోపు 120 మంది, 20,000 లోపు 288 మంది, 30,000 లోపు 443 మందికి ర్యాంకులు వచ్చాయి. కళాశాల డీన్ కె. అంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్స్ హవీల ప్రసాద్, టి.కౌసల్య, వేణు గోపాల్ రెడ్డి, విజయ మోహన్, సుజాత, హవీల, కృష్ణారెడ్డి, దేవెందర్, ఖైరున్నీసా, సాంబ శివరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్య కుమారి, జయరామి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కోర్‌డీన్ పి.లింగేశ్వర్‌రెడ్డి , అధ్యాపకులు



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకట్రాముడు

ఉపాధి పనులల్లో రాజకీయ జోక్యం తగదు : వ్యకాసం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పేదలకు నాలుగు మెతుకులు పెట్టే ఉపాధి హామీ పనుల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకటరాముడు అన్నారు. బుధవారం ఇ.తాండ్రపాడు గ్రామంలో ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకటరాముడు, సర్పంచి బాలపీర పరిశీలించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ గ్రామంలో రాజకీయ జోక్యం వలన రెండేళ్ల నుంచి పనులు లేక గ్రామంలో వ్యవసాయ కూలీలు చాలా ఇబ్బంది పడ్డామని మా దృష్టికి తెచ్చారన్నారు. కుటుంబానికి సంవత్సరానికి 100 రోజులైనా దాదాపు రూ. 28వేలు రాజకీయ జోక్యం వలన నష్ట పోయామని, ఇప్పటికైనా ఉపాధి హామీ పథకంలో రాజకీయ జోక్యం లేకుండా వుండాలని వారు పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తునాయన్నారు. చట్టానికి ఉన్న సౌకర్యాలన్నీ తొలగించారన్నారు. చాలా గ్రామాలలో 6 రోజులు పనులు చేసిన 4రోజులకు బిల్లులు వస్తున్నాయన్నారు. 6 రోజులు పనులు చేస్తే 6 రోజుల బిల్లులు వేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో పనులు చేసినా బిల్లులు రావు అనే అపోహను అధికారులు ఉపాధి కూలీలకు పోగట్టాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటి సభ్యులుగా పద్మావతి, సీలమ్మ, శాలిబి, లక్ష్మీదేవి, పార్వతమ్మ, నూర్జహాన్, లలితమ్మ, హైమావతీ, పద్మ,రానెమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

దేవాలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -కోడుమూరు

గోరంట్ల గ్రామ సర్పంచి బాలకృష్ణ , గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీ మాధవ స్వామి వారి దేవస్థానానికి నూతనంగా ఏర్పాటైన పాలకమండలీ చైర్మన్, పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హాజరయ్యారు. నూతనంగా ఏర్పడిన పాలకమండలి దేవస్థాన చైర్మన్‌గా అరువ నారాయణ, పాలక మండలి సభ్యులుగా సద్దల మనోహర్, కొక్కు మధుమోహన్, చింతమాను మద్దమ్మ, ఎరుకల ఏలేశ్వరీ, మాదిగ శ్యామలమ్మ , మంగలి లక్ష్మీదేవి వారందరూ దేవాలయంలో ప్రమాణస్వీకారాన్ని చేశారు. శ్రీ లక్ష్మీ మాధవ స్వామి వారి దేవస్థానంకు నూతనంగా ఏర్పాటైన పాలకమండలి చైర్మన్‌కు, పాలకమండలి సభ్యులకు ఈ దేవస్థానం లో మీ బాధ్యతలను మీరు సమర్థవంతంగా చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

బడి బస్సులకు భద్రత కరువు

- చిన్నారుల ప్రాణాలతో చెలగాటం
- ఫిట్‌నెస్ ధ్రువీకరణ లేకుండానే రోడ్డుపైకి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

బడి బస్సులు భద్రత లేకుండానే నడిచేస్తున్నాయి. ఫిట్‌నెస్ ధ్రువీకరణ లేకుండానే రోడ్డుపైకి వచ్చేస్తూ చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. వీటిపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు....

ప్రయివేటు, కార్పొరేటు బడులంటేనే మొదట గుర్తొచ్చేది బడి బస్సు. 10 నుంచి 20 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాల నుంచి కూడా ఆ బడి బస్సుల్లో విద్యార్థులు పాఠశాలలకు రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నారులు నిత్యం పాఠశాలకు రాకపోకలు సాగించే అలాంటి బడి బస్సులు భద్రత లేకుండా నడిచేస్తున్నాయి. నంద్యాల జిల్లాలోని పాఠశాల బస్సుల్లో 42 శాతం బస్సులు ఫిట్‌నెస్ ధ్రువీకరణ లేకుండా నడుస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫిట్‌నెస్ లేని పాఠశాల బస్సుల శాతం 32 శాతంగా ఉంది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 1,222 పాఠశాల బస్సులు ఉండగా వాటిలో 822 బస్సులకు ఫిట్‌నెస్ ఉండగా 400 బస్సులు ఫిట్‌నెస్ లేకుండా నడుపుతున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 692 పాఠశాల బస్సుల్లో 292 బస్సులకు ఫిట్‌నెస్ లేదు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ఫిట్‌నెస్ లేని బస్సులు ఫిట్‌నెస్ తీసుకోవాల్సి ఉండగా



యాజమాన్యాలు ఆ వైపు దృష్టి సారించడం లేదు. చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆ బస్సులను విద్యార్థులను తరలించేందుకు ఉపయోగిస్తున్నారు. పాఠశాల, కళాశాలల బస్సులకు సామర్థ్య పరీక్షలు చేసుకునేందుకు వీలుగా ఉమ్మడి జిల్లాలోని ఆర్‌టీఏ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో ఉంటూ సామర్థ్య పరీక్షలు చేపడుతున్నారు. ఫిట్‌నెస్ ధవపత్రం, పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలతో పాటు డ్రైవర్‌కు సంబంధించిన లైసెన్స్ చూపించి పరీక్షలు నిర్వహించుకోవాల్సి ఉంటుంది. డ్రైవర్ లైసెన్స్ వివరాలు బస్సుపై ముద్రించి ఉండాలి. అయితే డ్రైవర్‌తో పాటు బస్సులో ఉండే సహాయకుల వివరాలను కార్మిక శాఖ కార్యాలయంలో నివేదించి వారు ధ్రువీకరించిన పత్రం సైతం రవాణా శాఖ కార్యాలయంలో సమర్పించాలి.

నిబంధనలు ఇవీ...

- పాఠశాలల బస్సులు నడిపే డ్రైవర్ వయస్సు 60 ఏళ్ల లోపు ఉండాలి.
- ఐదేళ్ల భారీ వాహనం నడిపిన అనుభవం తప్పనిసరి.
- ప్రతి పాఠశాల బస్సుకు డ్రైవర్‌తో పాటు క్లీనర్‌ను నియమించుకోవాలి.
- బస్సు కండీషన్‌లో ఉండటమే కాకుండా బ్రేక్ వేసిన సమయంలో నాలుగు వైపులా పార్కింగ్ లైట్లు వెలగాలి.
- ప్రథమ చికిత్స బాక్స్, ఫైర్, అత్యవసర ద్వారాలు ఉండాలి.
- చిన్నపిల్లలు బస్సు ఎక్కేలా మెట్లకు కింది భాగంలో అదనంగా మరో మెట్టు అమర్చుకోవాలి.
- బస్సులోని కిటికీలకు ఇరువైపులా నాలుగు వరుసల పైపులు, జాలి అమర్చి ఉండాలి.
- వాహనం వేగంగా నడిపినా, అజాగ్రత్తగా వ్యవహరించినా, నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడినా డ్రైవర్లపై చర్యలు తీసుకునేలా పేరెంట్స్ కమిటీ ద్వారా బస్సులో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలి.
- బస్సుకు ముందు రెండు వైపులా పాఠశాల, కళాశాలల చిరునామాతో పాటు ఫోన్ నంబర్ విధిగా రాయాలి.

23 నుంచి 'జగనన్న సురక్ష'

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతులను పరిష్కారంలో నాణ్యత ప్రధానంగా ఉండాలని, అలాగే ఈ నెల 23 నుండి నెల రోజుల పాటు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో సమస్యల పరిష్కారం, ప్రాధాన్యత భవన నిర్మాణాల వేగవంతం తదితర పనులు జాప్యం లేకుండా నివారించేందుకు సచి వాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంపీ డీవోలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు సంబంధిత మండల స్థాయి అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని వారపు లక్ష్యాల ప్రగతి సాధనపై కృషి చేయాలని ఆదేశించారు. సచివాలయ వారపు సమర్థ లక్ష్యాల ప్రగతిపై కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా సంక్షిప్త వాయిస్ సందేశాలను పోస్ట్ చేసేందుకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ప్రగతి సాధించాలన్నారు. జిల్లా స్థాయి అధికారు లందరూ వారంలో కనీసం సంబంధిత సచివాలయ సిబ్బంది, అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి లక్ష్య ప్రగతిపై సమీక్షించాలన్నారు. అలాగే మండల స్థాయి అధికారులందరూ తమ సచివాలయ సిబ్బందితో ప్రతి వారం కనీసం ఒక వర్చువల్ సమావేశాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. నియోజక వర్గ ప్రత్యేక అధికారులు తమ మండలాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రధానంగా హౌసింగ్, నాడు-నేడు, స్పందన, పారిశుధ్యం, తాగునీరు, డ్రాప్ అవుట్ పిల్లలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, వసతి గృహాలు తదితర అంశాలను సమీక్షించి వాస్తవ నివేదికలను ఇవ్వాలని ఆదేశించారు.

దిశ యాప్‌తో సంపూర్ణ రక్షణ : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దిశ యాప్ మీ చెంత ఉంటే రక్షణగా పోలీస్ ఉన్నట్లేనని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు దిశ యాప్ మెగా డ్రైవ్ నిర్వహించారు. జిల్లాలో 4,778 మంది సెల్ ఫోన్‌లలో దిశ యాప్‌ను రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ దిశ యాప్‌పై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి వారి మొబైల్ ఫోన్‌లో యాప్ డౌన్లోడ్ చేసుకొని రిజిస్టర్ చేసుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా బుధ, గురువారాల్లో మెగా డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దిశ యాప్ కేవలం మహిళలకే కాకుండా ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందన్నారు. దిశ యాప్ మీ ఫోన్లో ఉంటే మీ చుట్టూ పోలీస్‌ల రక్షణ ఉన్నట్లేనని తెలిపారు.

డిఇఒగా కె.సుధాకర్ రెడ్డి బాధ్యతలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా కె.సుధాకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఇంచార్జ్ డిఇఒ ఎం.అనురాధ నుండి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. డోన్ ఉప విద్యాశాఖాధికారిగా పని చేస్తున్న సుధాకర్ రెడ్డికి జిల్లా విద్యాశాఖాధికారిగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. జిల్లాలోని ఉప విద్యా శాఖాధికారులు, ఎంఇఒలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన తెలిపారు. సమిష్టి కృషితో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.




బాధ్యతలు తీసుకుంటున్న నూతన డిఇఒ సుధాకర్ రెడ్డి

యువతకు ఆదర్శ విప్లవకారుడు చేగువేరా

- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నేతలు
- జిల్లా వ్యాప్తంగా చేగువేరా జయంతి

ప్రజాశక్తి - నంద్యాల

ప్రపంచ యువతకు ఆదర్శ విప్లవకారుడు చేగువేరా అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మధు కిరణ్ అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం, గెరిల్లా విప్లవకారుడు చే గువేరా 95వ జయంతి సందర్భంగా బుధవారం నంద్యాల పట్టణంలోని నరసింహయ్య భవన్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రపంచ మానవాళి విముక్తి కోసం, భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా అమెరికన్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా ఆఖరి క్షణం వరకూ పోరాడిన ధీరుడు, కోట్లాది మంది యువత గుండెల్లో నిలిచిన గెరిల్లా యోధుడు చేగువేరా అన్నారు. నేడు బిజెపి మతోన్మాద శక్తులను అంతం చేయడానికి చే గువేరాను ఆదర్శం చేసుకోవాలని, సమాజంలో పెరుగుతున్న నిరుద్యగంపై, ఆర్థిక అసమానతలపై ప్రశ్నించి ప్రభుత్వాలపై పోరాడటానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. **ఆత్మకూరు :** చేగువేరా జయంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మావతి స్కూల్‌లో చెస్ పోటీలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చెస్ పోటీలలో మొదటి బహుమతి మహాలక్ష్మి, రెండవ బహుమతి హేమాంబ, మూడవ బహుమతి పద్మజలకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు షైక్ ఇస్మాయిల్, సద్దాం హుసేన్, ఎన్.స్వాములు, మాబాష, పి.సుధాకర్, శివుడు, గణపతి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని శ్లోక స్కూల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేగువేరా జయంతి సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్కా కుమార్ చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. మండల నాయకులు అబ్దుల్ బాషా, రాజు, కిరణ్ , నవీన్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు. **డోన్ :** పట్టణం లోని కొండపేటలోని సిపిఎం కార్యాలయంలో చేగువేరా చిత్రపటానికి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి నక్క శ్రీకాంత్, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి శివరామ్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కిహరి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అశోక్, సిపిఎం తారకరామ్ నగర్ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమృత, మాదేవిలు మాట్లాడారు. **పాములపాడు :** పాముల పాడులోని సిపిఎం కార్యాలయంలో చేగువేరా చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి స్వామన్న, ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకుడు చెన్నయ్య, సేవా భారతి (వైఆర్‌డిఎస్) అధ్యక్షుడు యస్.షర్ఫుద్దీన్ అలి, రజక సంఘం మండల అధ్యక్షుడు వి. రామకృష్ణుడు, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం.వెంకట రమేష్, ప్రజాసంఘాల నాయకులు రామ్మూర్తి, ఖాజాలు నివాళులర్పించారు.



నంద్యాల : నివాళ్లులర్పిస్తున్న డిఐవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు



ఆత్మకూరు : మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి.యేసురత్నం



మాట్లాడుతున్న చిటికెల సలోమి

ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలపై దృష్టి

- ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్

ప్రజాశక్తి - వెలుగోడు : వెలుగోడు మండలంలోని ఎస్సీ, ఎస్టీల సమస్యలపై దృష్టి సారిస్తామనిజిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ చిటికెల సలోమి అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై జగన్ మోహన్‌లతో కలిసి ఆమె ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలపై ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటామని తెలిపారు. ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను, వాటి పరిష్కార మార్గాలకు ఉన్నతాధికారులకు చేరవేస్తామన్నారు.

నందికొట్కూరు మున్సిపల్ ఎఇగా కృష్ణలత

ప్రజాశక్తి - నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపాలిటీ నూతన ఎఇగా కృష్ణలత బుధవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏఈగా విధులు నిర్వహిస్తున్న కృష్ణలత సాధారణ బదిలీలో భాగంగా నందికొట్కూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎఇ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

నిరంతరం సేవా కార్యక్రమాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ఎన్ని అడ్డంకులు వచ్చినా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్‌లో శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో శిల్పా మహిళా సహకార్‌లో సభ్యత్వం ఉన్న 252 మంది మహిళలకు ఎమ్మెల్యే రూ. 34 లక్షల 4 వేలు రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా, గెలుపు ఓటములకు సమానంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు మాత్రం తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని,ఎంతమంది ఎన్ని ఇబ్బందులు పెట్టినా మహిళల కోసం సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామన్నారు.



శిల్పా మహిళా సహకర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తిరుగులేని ఫలితాలతో మళ్లీ

'ఎస్‌డిఆర్ ఆకాంక్ష' విద్యార్థులు ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నీట్ 2023 ఫలితాల్లో ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజీ విద్యార్థులు తిరుగులేని ఫలితాలతో మళ్లీ ప్రభంజనం సృష్టించారు. బుధవారం కళాశాలలో చైర్మన్ ఎస్.కొండారెడ్డి మాట్లాడుతూ కళాశాల స్థాపించిన అతి తక్కువ కాలంలోనే ఇంతటి విజయాలు సాధించడం పట్ల జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్‌డిఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. నీట్ ఫలితాల్లో వి.శివ తరుణ్ 640, పి.మణిదీప్ కుమార్ రెడ్డి 632 మార్కులతో ప్రభంజనం సృష్టించారని చెప్పారు. కె.విజయ్ 617, ఆర్.తులసి 580, జి.రఘురామ్ 568, ఎన్. గురు కళ్యాణి 563, కె.అమృత 558, ఎస్. దావూద్ హుస్సేన్ 556, వై.సూర్యతేజ 552, సి.నిత్యనంద 551 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొత్తం 60 మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా అందులో 500 మార్కులకు పైగా 18 మంది, 450 పైగా 31 మంది, 400 పైగా 42 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. రవిక్రిష్ణ, డా. గెలివి సహదేవుడులు ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని వారు ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి గల కారణం బోధించిన తమ అధ్యాపకులని, అధ్యాపకేతర బృందం కృషి అన్నారు.





ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ముఖ్య అతిథులు

ఈఎపి సెట్‌లో 'రావూస్' విజయభేరి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈఎపి సెట్ ఫలితాలలో ఇంజనీరింగ్ అగ్రికల్చర్ విభాగంలో రావుస్ విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధించి విజయభేరి మోగించినట్లు రావుస్ కళాశాల డైరెక్టర్ ఏ.మోని చంద్ర బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ విభాగంలో ఎస్ లికిత 1451 ర్యాంకు, పి.మహాశ్రీ 2394, ఎస్పి సుభాన్ 3250, వై డి చందన 4364, ఎస్.అమ్రిన్ 4692, సుప్రియ 6,613, ఎం దివ్య మంజుల 6668, పదివేల లోపు 13 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో ఎం.లక్ష్మి కుముదా 4889, ఏ అక్షిత లక్ష్మి 5215, సిఎస్ హమీద్ 59, ఆర్ సాయి శ్రీ 8213, అస్మిత 9195, పదివేల లోపు ఐదు మంది విద్యార్థులు, 15 వేలలోపు 12 మంది, 20 వేలలోపు 30 మంది ర్యాంక్‌లు సాధించినట్లు చెప్పారు. ఇంజనీరింగ్ విభాగంలో 98 శాతం విద్యార్థులు క్వాలిఫై అయ్యారని తెలిపారు. ఇంతటి ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు, డైరెక్టర్ మోనిచంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో జేఈఈ, నీట్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో రావుస్ కళాశాల డైరెక్టర్ ఏ.మోని చంద్ర

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆవుల పుల్లారెడ్డి సేవా సమితిలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, ఎక్సైజ్ సీఐ చంద్రమణి ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ శిబిరంలో కర్నూలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు 30 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆళ్లగడ్డ సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ సభ్యులు వెంకటేశ్వర్లు, ఉయ్యాలవాడ బాబు, ఎర్రగుంట్ల మద్దిలేటి, విజయ్ కాంత్ , వీరేష్, మాలిక్, విజయ్, ఈశ్వర్, నాగేంద్ర, డిఎఫ్ఒ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

49 సార్లు రక్తదానం చేసిన వికలాంగుడు గుండా రవికుమార్

పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, వికలాంగుడు గుండా రవికుమార్ 49 సార్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు రవి కుమార్‌ను అభినందించారు.



రక్తదానం చేస్తున్న ఎక్సైజ్ సీఐ చంద్రమణి



రుద్రవరం: కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

జగనన్న విద్య కానుక కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీచైర్మన్ గంధం వీరా రాఘవరెడ్డి విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యనందించేందుకు జగనన్న విద్యా కానుక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలస్వామి, ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అవుకు :** మండలంలోని నిచ్చెనమెట్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ శ్రీధర్ రావు ఆదేశాల మేరకు జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు హెచ్‌ఎం గెలగాని ఓబుల్ రెడ్డి పంపిణీ చేశారు. **కొత్తపల్లి :** కొత్తపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న విద్యా కానుక కిట్లు జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సుంకన్న ఆధ్వర్యంలో జగనన్న కానుక కిట్లను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

17న మందకృష్ణ మాదిగ రాక

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఈనెల 17న నంద్యాల జిల్లా పర్యటనకు రానున్నట్లు ఆ పార్టీ అధికార ప్రతినిధి పూల వెంకట సుబ్బన్న బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధించడమే లక్ష్యంగా నూతన నిర్మాణ ప్రక్రియలో భాగంగా మండల పరిధిలోని పార్నపల్లి టిటిడి కళ్యాణ మండపంలో ఈ నెల 17న నిర్వహించబోయే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెస్‌పి జిల్లా కన్వీనర్ ఓబులేసు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాలను అధికారులు తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. భాగ్యలక్ష్మి ఫర్టిలైజర్స్, ఏసిఎస్ఆర్ ఫర్టిలైజర్స్, విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను, బిల్లు బుక్కులను పరిశీలించారు. కొన్ని షాపులలో రికార్డులు సరిగా లేనందువల్ల రూ. 2 లక్షల 53 వేలు విలువగల పురుగుమందుల అమ్మకాన్ని నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

కౌలు కార్డులు తీసుకోవాలి : ఎడి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో ఉన్న కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులను తీసుకోవాలని ఆత్మకూరు ఏడి ఆంజనేయ తెలిపారు. బుధవారం కొత్తపల్లి మండల వ్యవసాయ కార్యాలయంలో ఎఒ మహేష్ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్ర సిబ్బందికి ప్రస్తుతం వ్యవసాయ శాఖలో జరిగే కార్యక్రమాలపై వివరించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి నారాయణ, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

అడ్మిన్ల పనితీరుపై కమిషనర్ అసంతృప్తి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పట్టణంలోని అన్ని సచివాలయాల అడ్మిన్ల పని తీరుపై మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రా రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని అన్ని సచివాలయాల అడ్మిన్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కొంతమంది అడ్మిన్లు ఆలస్యంగా వచ్చారు. దీంతో వారిని కమిషనర్ సమావేశానికి అనుమతించకపోవడంతో హాల్ బయటే ఉండాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాలలో సిబ్బంది మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బందిపైన పలు ఆరోపణలు వస్తున్నాయని, ఇలాగే జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఆయా సచివాలయాల పరిధుల్లో శానిటేషన్, తాగునీరు వంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభం అయితే కొంతమంది అడ్మిన్లు 11 గంటలకు రావడం పట్ల కమిషనర్ అసహనం వ్యక్తం చేస్తూ వారిని సమావేశంలోకి అనుమతించకుండా సమావేశం ముగిసే వరకూ బయటనే నిలబెట్టారు.



సమావేశానికి అనుమతించకపోవడంతో బయటే ఉన్న అడ్మిన్లు

నీట్ ఫలితాల్లో డోన్ విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థిని గంట్ల రోహిణి సంకేతకు స్వీటు తినిపిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - డోన్

నీట్ ఫలితాల్లో డోన్ మండల విద్యార్థినులు ప్రతిభ చాటారు. రైతు గంట్ల సుధాకర్, గంట్ల సరస్వతిల కుమార్తె గంట్ల రోహిణి సంకేత నీట్ ఫలితాలలో 720 మార్కులకు 583 మార్కులు సాధించింది. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 39439 ర్యాంకు, ఒబిసి కేటగిరిలో 17654 ర్యాంకు సాధించి ప్రతిభ చాటారు. ఒకటి నుంచి పది వరకు డోన్ పట్టణంలోని శ్రీ సుధా విద్యాలయ స్కూల్, ఇంటర్ విజయవాడలోని శ్రీ చైతన్య కళాశాలలో చదివారు. భవిష్యత్తులో ఎండి కార్డియాలజిస్ట్ లేదా ఎంఎస్ కార్డియాలజిస్ట్ పూర్తి చేసి మాస్వగ్రామం దొరపల్లి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని తన కోరిక అని విద్యార్థిని తెలిపారు. అలాగే వాహనాల ఇన్సూరెన్స్ ఏజెంట్ ఎస్ఎస్వి రవిశంకర్ రెడ్డి, లేడీస్ ఫ్యాషన్ డిజైనర్ ఎస్.పూర్ణచంద్రికల కుమార్తె సిరిగిరెడ్డి సంగీత రెడ్డి నీట్ ఫలితాలలో 632 మార్కులు సాధించింది. ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 12787 ర్యాంకు, జనరల్ ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 1486 ర్యాంకు సాధించింది. ఒకటి నుంచి ఏడవ తరగతి వరకూ కర్నూల్లోని ఇండస్ హైస్కూల్, ఎనిమిది నుంచి ఇంటర్ వరకు కర్నూల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో, విజయవాడలోని శ్రీ గోసా లైట్స్ మెడికల్ అకాడమీలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్నారు. భవిష్యత్తులో గైనకాలజిస్ట్ అయి స్త్రీలకు సంబంధించి సమాజంలో ఉండే నిరుపేదలకు వైద్య సేవలు అందించాలని తన కోరిక అని విద్యార్థిని తెలిపారు.



సిరిగిరెడ్డి సంగీత రెడ్డి

నీట్లో మెరిసిన అవుకు ఆణిముత్యాలు

అవుకు : ఆల్ ఇండియా నీట్ మెడిసిన్ ఫలితాల్లో అవుకు పట్టణానికి చెందిన నలుగురు విద్యార్థులు అర్హత సాధించారు. అవుకుకి చెందిన విశాలాంధ్ర విలేఖరి ఎస్వి చలమారెడ్డి కుమారుడు ఎస్. వివేకానంద రెడ్డి 589 మార్కులు, తాలేపల్లి జనార్ధన్ కుమార్తెలు తాలేపల్లి పల్లవి 575, తాలేపల్లె పవిత్ర 554, ప్రభుత్వ ఉపాధ్యాయుడు భాస్కర్ కుమార్తె మహిత 538 మార్కులు సాధించి నీట్ విభాగంలోని మెడిసిన్లో సీటు సాధించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకటే గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు మెడిసిన్ విభా గంలో సీటు సాధించడం గర్వ



సీట్ సాధించిన అవుకు విద్యార్థులు

కారణమని బంధువులు, మిత్రులు, పట్టణ ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

ఉచితంగా మెడికల్ సీటు సాధించిన విద్యార్థి

గడివేముల : గడివేములకి చెందిన కొమ్ము లింగన్న, కొమ్మువిజయ్ కుమారిల కుమారుడు కొమ్ము శ్యామ్చరణ్ నీట్లో498 మార్కులు సాధించి, క్యాటగిరిలో 4733 ర్యాంక్ సాధించాడు. ఉచితంగా మెడికల్ సాధించాడు. ఇంటర్మీడియట్ కర్నూల్ శ్రీ చైతన్య కాలేజీలో చదివినట్లు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. ఉచితంగా మెడికల్ సీటు సాధించడంతో గ్రామంలోని పెద్దలు విద్యార్థిని అభినందించారు.



మెడిసిన్ సీట్ సాధించిన విద్యార్థికి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూర్

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సుదర్శన వర్మ స్మారక భవనంలో స్వచ్ఛభారత్ కార్మికుల సమావేశం ఆ సంఘం అధ్యక్షులు స్వాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోతే ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. స్వచ్ఛభారత్ కార్మికులతో గ్రామ సర్పంచులు పారిశుధ్య పనులతో పాటు ఎలక్ట్రికల్ వర్క్స్, మంచినీటి పైప్ లైన్లు గుంతలు తీయడం, బోరింగ్ చేయడం, సచివాలయ భవనాలు, రకరకాల పనులను చేయిస్తూ బానిసలకంటే హీనంగా చూస్తున్నారని చెప్పారు. జీతాలు ఇవ్వమని అడిగితే పనులు మానుకోండి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధుల నుండి జీతాలు ఇవ్వమని జీవో ఇచ్చినప్పటికీ అమలు చేయడం లేదన్నారు. చెత్త తీసుకెళ్లే బండ్లు రిపేర్ అయితే స్వచ్ఛభారత్ కార్మికులని సొంత ఖర్చులతో రిపేరు చేయించుకోవాలని అధికారులు ఆదేశించడం తగదన్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే పని చేస్తున్న కార్మికులను తొలగించి అధికార పార్టీ నాయకులు ఆ పోస్టులను అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ నిధుల నుండి స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, వారి సమస్యలను పరిష్కరించాలని, చెత్త బండను రిపేరు చేయాలని, సబ్బు, నూనె, డ్రస్సులు, పరికరాలు ప్రభుత్వమే సమకూర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు, స్వచ్ఛభారత్ కార్మికులు హనుమంతు, రాజారావు, రవి, సుబ్బన్న, వెంకటేశ్వర్లు, అంకన్న, రమేష్, సత్యరాజు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం



నందన చక్రవర్తి సేవ సంస్థ సెక్రెటరీపి.బి.గణేష్ యాదవ్ సన్మానించి జ్ఞాపకం అందజేస్తున్న అధికారులు

నందన చక్రవర్తి సేవా సంస్థ సెక్రెటరీకి సన్మానం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం గ్రామానికి చెందిన నందన చక్రవర్తి సేవ సంస్థ సెక్రెటరీ పిబి.గణేష్ యాదవ్ను కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులను బుధవారం కర్నూలు పట్టణంలో సన్మానించారు. కర్నూలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులకు సన్మానం, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కర్నూల్ డిఎంహెచ్ఒ డా.రామ గిడయ్య, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.గోవిందా రెడ్డి, కెవి.సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, రఘునాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.

గుడిసె దగ్ధం

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని ఒంటిగుడిసె తండాలో ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై గుడిసె దగ్ధమైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన దేవిబాయి ఉదయం పొలం పనులకు వెళ్లేందుకు వంటకు సిద్ధం చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు వేగంగా వ్యాపించి కొట్టం దగ్ధమైంది. స్థానికులు గమనించి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఇంటిలోని వంట సామాగ్రి, నిత్యవసర వస్తువులు, ఇతర వస్తు సామాగ్రి కాలిపోయాయి. సుమారు లక్ష రూపాయల మేర ఆస్థి నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరారు.



మంటలను ఆర్పుతున్న స్థానికులు

వేడుకలా గడపగడప కార్యక్రమం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

వాడవాడలా వేడుకగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో 115వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంక్షేమ పథకాల కరపత్రాలను గడపగడపకు తిరుగుతూ లబ్ధిదారులకు అందజేశారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎర్రబోలు పురుషోత్తం రెడ్డి, గ్రామ సర్పంచ్ దేవి, ఎంపిటిసి రత్నమ్మ, బుజ్జల శేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సుగుణ, వైసీపీ నాయకులు బాలరెడ్డి మల్లికార్జునరెడ్డి, ఎర్రబోలు శివారెడ్డి, మారెళ్ల రామసుబ్బన్న, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల పరిధిలోని గుడిపాటి గడ్డలో :



విద్యార్థులతో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు గుడిపాటి గడ్డలో వార్డు కౌన్సిలర్ నాగమ్మ, వార్డు ఇన్చార్జ్ దండే సుధాకర్, కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, ఆర్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 115వ రోజు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. సిఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మాజీ కౌన్సిలర్ దండే బుజ్జయ్య, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరం, వైసిపి నాయకులు దండే శ్రీనివాసులు, అమీర్, గన్ని బ్యాగ్స్ షేక్ష, కౌన్సిలర్స్, వార్డు ఇన్చార్జిలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణాలు వేగవంతం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు

జగనన్న ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో గోపికృష్ణ సూచించారు. బుధవారం మండలంలోని చెలిమిల్ల గ్రామంలో ఇంటి నిర్మాణాలను ఎంపీడీవో పరిశీలించారు. అనంతరం సచివాలయ, హౌసింగ్ ఉద్యోగస్తులతో సమావేశం నిర్వహించి ఇంటి నిర్మాణం వేగవంతం చేయాలని సూచనలు చేశారు. ఇంతవరకు నిర్మించుకున్న వారికి బిల్లులో పడేవిధంగా చూడాలన్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారికి ప్రోత్సాహంగా ఎప్పటికప్పుడు బిల్లు పడేవిధంగా చూసి ఇంటి నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శివరామకృష్ణారెడ్డి, సర్పంచ్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్, సచివాలయ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

దళితులపై పోలీసుల దాడి దారుణం : బిఆర్ఎఫ్

ప్రజాశక్తి - శ్రీశైలం

తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం (మం) తిరుమలయ్య పాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేయాలని కుట్రపన్నిన వారిపై చర్యలు తీసుకోకుండా ప్రశ్నించిన దళితులపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేయడం దారుణమని భీమ్ రక్ష ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మట్టుపల్లి సుబ్బరాయుడు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రక్షక భటులా లేక రాజకీయ పార్టీలకు కొమ్ముకాసే రౌడీలా అని ధ్వజమెత్తారు. దళితులను విచక్షణారహితంగా కొట్టి తప్పుడు కేసులు బనాయించిన పోలీసులపై చర్యలు తీసుకుంటూ, తప్పుడు కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనుమతి లేకుండా బోర్ బ్లాస్టింగ్లు

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని తమ్మరాజుపల్లె గ్రామంలో క్రషర్ మిషన్ల వారు ఎలాంటి అనుమతులు లేకుండా 150 అడుగుల మేర బోర్ బ్లాస్టింగ్లు జరుపుతున్నారని గ్రామ సర్పంచి బత్తుల విజయ గౌరి తెలిపారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆమె గ్రామస్తులుతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో కంకర మిషన్ల వల్ల గాలి, శబ్ద కాలుష్యం ఏర్పడు తుందని, అనుమతులు లేని బోర్ బ్లాస్టింగ్ల వల్ల నీటి కాలుష్యం ఏర్పడి ప్రజలు డయేరియా బారిన పడుతున్నారని అన్నారు. క్రషర్ మిషన్ చప్పుల్ల వల్ల రిజర్వ్ ఫారెస్ట్లోని వణ్యజీవులు, పక్షులు చెల్లా చెదురు అవుతున్నాయని, క్రూర మృగాలు అడవి నుండి జనావాసంలోకి వచ్చే అవకాశం వుందన్నారు. అనంతరం సర్పంచి గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్కు వినతి పత్రం సమర్పించారు. ఇదే వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్కు, పోలీస్ శాఖ వారికి అందిస్తున్నట్లు సర్పంచి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బత్తుల శేషా రెడ్డి పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందిస్తున్న సర్పంచి, ప్రజలు

చిరుధాన్యాల ఉపయోగాలు తెలపండి

- సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు చిరుధాన్యాలు, వాటి లాభాలను తెలియజేయాలని సహాయ వ్యవసాయసంచాలకులు డి రాజశేఖర్ సిబ్బందికి సూచించారు. బుధవారం నంద్యాల మండలం కానాల గ్రామంలోని 2వ రైతు భరోసా కేంద్రంలో సహాయ వ్యవసాయ సంచాలకులుడి.రాజశేఖర్, ఎఒ ఇ.ప్రసాద రావులు మండలంలోని 20 రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గత సంవత్సరం ప్రగతిని,ఈ సంవత్సరం లక్ష్యాలను తెలియజేశారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో 20 మెట్రిక్ టన్నులు ఎరువులు ప్రీ పొజిషన్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమములో విఎఎలు, విహెచ్ఎలు, ఎంపిఇఒలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో బుధవారం మట్టినమున సేకరణపై రైతు భరోసా సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ, సాయిల్ హెల్త్ పోర్టల్లో రైతుల వివరాల నమోదు, రైతు పొలంలో జియో టాగింగ్ తదితర అంశాలపై వివరించారు. ఎఇఒ, ఎంపిఇఒలు, విఎఎలు, విహెచ్ఎలు, విఎస్ఎలు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని 2వ రైతు భరోసా కేంద్రంలో ఏవో రంగనేతాజీ ఆధ్వర్యంలో మట్టి పరీక్షల నమూనాల సేకరణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాల్లోని సిబ్బందికి మట్టి పరీక్షలు సేకరించడం, వాటిని నమోదు చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓలు,సచివాలయాల విఏఎలు,విహెచ్ఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డి.రాజశేఖర్



రాష్ట్రంలో వైసిపి అవినీతి పాలన : టిడిపి

ప్రజాశక్తి - ప్యాపిలి : రాష్టంలో వైసిపి అవినీతి పాలన నడుస్తుందని టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జి ధర్మారం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎస్సి కాలనికి చెందిన కార్యకర్తలు పార్టీలో చేరారు. మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోకు ఆకర్షితులమై పార్టీలో చేరామని వారు తెలిపారు. చిన్న సుంకన్న, వెంకటేష్, దుర్గారావు, రామచంద్ర, నాగన్నతో ఆపటు దాదాపు 25 మంది కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో రాఘువేంద్ర, రామ సుబ్బయ్య, సుంకయ్య, రాంమోహన్, పెద్ద రామాంజినేయులు, సుదర్శన్, ధనం మధు, కొంగనపల్లి మధు, చల్లావీర, గోపాలరెడ్డి, మౌలాలి రెడ్డి, ఎస్కె.వలి పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలి : కెవిపిఎస్


ప్రజాశక్తి - నందికొట్కూరు : డప్పు కళాకారులను ప్రభుత్వం గుర్తించి రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కే రంగమ్మ డిమాండ్ చేశారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు డప్పు కళాకారులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డప్పు కళాకారులకు మూడు సెంట్లు స్థలం, ఇల్లు నిర్మించాలని, బస్సు చార్జీలో 50 శాతం రాయితీ, రూ. 5 లక్షలు బీమా, కార్పోరేట్ స్కూల్లో వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామదాసు, డప్పు కళాకారులు సుంకన్న, జమ్మన్న, మాదస్వామి, లక్ష్మన్న, శేషన్న, తిరుపాలు, యేసు రత్నం, చిన్న యేసు రాజు, లింగన్న, బాబులు, బాలయ్య, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యేకు సిఐటియు వినతి

ప్రజాశక్తి - నంద్యాల

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి కెఎండి గౌస్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ, మున్సిపాలిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలను కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరుతూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, జిఒ 7 ప్రకారం స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలను అమలు చేయాలని కోరారు. అర్హులైన వారందరికీ ఇల్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, నంద్యాల మున్సిపాలిటీ నుండి తొలగించిన 44 మంది కార్మికులకు హైకోర్టు తీర్పు ప్రకారం 18 నెలల వేతనాలు చెల్లించాలని, ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన మున్సిపల్ కార్మికుడు తులసీరామ్ మధు కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు రామకృష్ణ, ఆదాము, నాగేశ్వరరావు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆవాజ్ కమిటీ నేతలకు సన్మానం

ప్రజాశక్తి - నందికొట్కూరు

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ధన్వంతరి సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛంద రక్తదానం కార్యక్రమాలు నిర్వహించిన సేవా సంస్థలు, సోషల్ ఆర్గనైజర్లు, ఇతరులతో కృతజ్ఞతా కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జి. నరేంద్ర నాథ్ రెడ్డి, సిఏఆర్ఎంఒ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ భాస్కర్, డాక్టర్ శాంత ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆవాజ్ కమిటీ ఆవిర్భావ దినోత్సవం రోజు మెగా రక్తదాన శిబిరం నిర్వహించి దాదాపు 200 యూనిట్ల రక్తాన్ని సేకరించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు అబుబక్కర్, ఉపాధ్యక్షులు అబ్దుల్ రహిమాన్,పట్టణ కార్యదర్శి షేక్.అబ్దుల్లాలకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ జి.నరేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ భాస్కర్లు ప్రశంసా పత్రం, మెమొంటోను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో నందికొట్కూరు బ్లడ్ స్టోరేజ్ ల్యాబ్ టెక్నీషియన్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన సేవలు అందించాలి : ఎడిఎ

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

వ్యవసాయ సిబ్బంది రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని డివిజనల్ వ్యవసాయ అధికారి రాజశేఖర్ సూచించారు. బుధవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి స్వాతితో కలిసి వ్యవసాయ సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ముందుగా ఆయన స్థానిక రైతు భరోసా కేంద్రాల్లోని ఎరువుల స్టాక్, కియోస్కోను పరిశీలించారు. అనంతరం ఖరీఫ్ సీజన్లో చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే కౌలు కార్డు కోసం దరఖాస్తు చేసుకొని కౌలు రైతులు ఈనెల 30 వరకు గడువు ఉన్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిఎం కిసాన్ అందని రైతులు ఈకేవైసీ చేయించుకోవాల్సిందిగా తెలిపారు. మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో ఏఈఓ స్వరూప, సునంద, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా కేంద్రంలో ఎరువుల స్టాక్ ను పరిశీలిస్తున్న ఏడీఏ రాజశేఖర్

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - పగిడ్యాల

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని లక్ష్మాపురం సర్పంచి సిరిగిరి సుజాత అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచి హాజరై మాట్లాడారు. నాడు-నేడు పథకం కింద పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ప్రిన్సిపల్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ. ఆణిముత్యాలలో భాగంగా పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు నగదు ప్రోత్సాహ బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతిలో లక్ష్మి 537 మార్కులు సాధించినందుకు మొదటి బహుమతి రూ.3 వేలు, అనిత (533 మార్కులు)కు రెండవ బహుమతి రూ.2 వేలు, మధులత (529 మార్కులు)కు మూడో బహుమతి రూ.వెయ్యి సర్పంచి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద వెంకట్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న సర్పంచ్ సుజాత, ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ